# రైతు సేవలో సహకార సంఘాలు



కాల్వశ్రీరాంపూర్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, ఎమ్మెల్యే దాసరి

- పంట ఉత్పత్తుల నిల్వకు కోసం గోదాముల నిర్మాణం
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 5: రైతు సేవలో సహకార సంఘాలు పని చేస్తున్నాయని, రైతులు పండించిన ఉత్పత్తును నిల్వ చేసేందుకు ప్రభుత్వం గోదాములు నిర్మిస్తున్నదని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం తో నిర్మించిన గోదామును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు మాట్లాడారు. కొత్త ప్రణాళికలతో సహకార సంఘాలు అభివృద్ధి చెందాలని, సంఘాలు బాగుంటేనే సహకార వ్యవస్థ ప్రగతి సాధిస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో నీళ్లు లేక బీళ్లు వారి ఎండిన పంట పొలాలు నేడు కాళేశ్వరం జలాలతో కళకళలాడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. గోదాము నిర్మాణానికి భూమి విరాళంగా అందించిన మాజీ ఎమ్మెల్యే కాల్వ రాంచంద్రారెడ్డి కుమారులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మాట్లాడారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ జాతీయస్థాయిలో దూసుకుపోతున్నదని చెప్పారు. రవీందర్‌రావు వచ్చిన తరువాత సంఘా లు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. అంతకు ముందు సహకార సంఘం పాలకవర్గం సభ్యులు రవీందర్‌రావు, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, విండో చైర్మన్లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, వైస్ చైర్మెన్ కామిడి సంధ్య వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మాదాసి సువర్ణ రాంచంద్రం, ఉప సర్పంచ్ కరుణాకర్‌రావు, కేడీసీసీబీ ఉపాధ్యక్షుడు పింగిలి రమేశ్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణరావు. నాబార్డు డీడీఎం జయప్రకాశ్, జిల్లా సహకార సంఘం అధికారి మైఖేల్‌బోస్, సత్యనారాయణ రావు, కేడీసీసీబీ మేనేజర్ కరుణశ్రీ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ నిదానపురం దేవయ్య, సీఈవోలు కోలేటి శ్రీనివాస్, విజేందర్, విండో డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



జూలపల్లి : కేసీఆర్ స్పోర్ట్ స కిట్లు అందజేస్తున్న జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

జూలపల్లి, అక్టోబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నదని జడ్పీటీసీ సభ్యుడు బొద్దుల లక్ష్మణ్ పేర్కొన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణ క్రీడాకారుల కోసం ప్రభుత్వం సరఫరా చేసిన ఆట వస్తువులను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచులు బంటు ఎల్లయ్య, మాంకాలి తిరుపతి, కుంటూరి రాజయ్య, సొల్లు పద్మ, మండల ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు దండె వెంకటేశం, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, ఎంపీవో కిరణ్, నాయకులు కొత్త రవీందర్, మారుపాక కుమార్, కంకణాల జ్యోతి బసు, సొల్లు శ్యామ్, కాంతయ్య ఉన్నారు.

**కేసీఆర్ స్పోర్ట్ స కిట్ల పంపిణీ**

ఓదెల, అక్టోబర్ 5: గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలకు ప్రభుత్వం మంజూరు చేసిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. మండలంలోని ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఎంపీపీ రేణుకాదేవి, మాజీ సర్పంచ్ మహేందర్, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ అబ్దుల్ వాజిద్, సూపరింటెండెంట్ శ్రీధర్, మండల పరిషత్ సిబ్బంది వెంకన్న, సతీష్‌గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరం

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్ 5: మండలంలోని నారాయణపూర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరాన్ని సర్పంచ్ మూల స్వరూప–రాజేశంగౌడ్ ప్రారంభించారు. దాదాపు 140 మందికి రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు చేశారు. 25 మందికి ఉచిత మోతె బిందు (కంటి శక్లాల) ఆపరేషన్ కోసం కరీంనగర్‌లోని దవాఖానకు పంపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేశ్, ఉపసర్పంచ్ ఎర్రవెల్లి రామారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి రాయల్ల నవీన్, తమ్మనవేని సతీశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టర్ విడుదల

కాల్వశ్రీరాంపూర్, ఆక్టోబర్ 5: ఈనెల 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను మండల కేంద్రంలో గురువారం విడుదల చేశారు. సభకు కులస్తులు తరలిరావాలని కోరారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కలవేన రమేశ్, జిల్లా డైరెక్టర్ బొజ్జం సారయ్య, కుల సంఘం నాయకులు రేకుల రఘు, కందుల శ్రీనివాస్, యాదగిరి శ్రీనివాస్, చిక్కుల సాంబయ్య, పులి రవి, పిట్టల శంకర్, గట్టు శంకర్, ఊదరి పోచాలు, దాసరి మల్లేశ్ పాల్గొన్నారు.



సుల్తానాబాద్ : చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతారమేశ్

## మహిళా సంక్షేమానికి సీఎం ప్రాధాన్యం

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13, 14వ వార్డుల్లో మహిళలకు గురువారం బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఒకటో వార్డులో కౌన్సిలర్ పసెడ్ల మమతసంపత్ చీరెలు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనికశ్రీనివాస్, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ , నాయకులు సిద్ద తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్పీలు పాల్గొన్నారు. కొదురుపాకలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, సర్పంచ్ దేవరనేని సాగర్‌రావు, పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ తాటికొండ మహేందర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు తోడేటి బాలాజీ గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు స్వామి, రాజయ్య, మహిళలు పాల్గొన్నారు.

ధర్మారం,అక్టోబర్5: మండలంలో రెండో రోజు బతుకమ్మ చీరెల పంపిణీ కొనసాగింది. ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు చీరెలు అందజేశారు.

ఎలిగేడు, అక్టోబర్ 5: మండలంలోని అన్ని జీపీల్లో సర్పంచులు, కార్యదర్శులు, అధికారులు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మండిగ రేణుక, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు బూర్ల సింధూజ, మాడ కొండాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, అర్శనపెల్లి వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి ఎల్లవ్వ, ఆర్‌కే రాజా, దుగ్యాల శ్వేత, తంగెళ్ల స్వప్న, గోపు విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్య, గొల్లె కావేరి, పెద్దొళ్ల అయిలయ్య, దేవరనేని ప్రభావతి, నాయకుడు బూర్ల వెంకట సత్యం, వార్డు సభ్యుడు చంద్రయ్య, మహిళలు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ



చేపపిల్లలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కునారపు రేణుకాదేవి

ఓదెల, అక్టోబర్ 5: తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన చేప పిల్లలను మండలంలోని వివిధ గ్రామాల మత్స్యకారులకు ఎంపీపీ కునారపు రేణుకాదేవి గురువారం పంపిణీ చేశారు. మండలంలోని 22గ్రామాలకు 13లక్షల చేప పిల్లలను మత్స్య సహకార సంఘాలకు పంపిణీ చేశారు. ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలకు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట చినస్వామి, డీఎఫ్ఓ భాస్కర్, హరీశ్, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య, నాయకులు రేగుల తిరుపతి, మంద కొమురయ్య, వీరవేని రమేశ్, పెండం రాములు, ఈరవేని రాజు, రాయిల్ల రాజేశం, వీర్ల సదయ్య, మొండయ్య, పిట్టల కొమురయ్య పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డుకు ఎంపిక

ధర్మారం,అక్టోబర్ 5:ధర్మారం అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు తాళ్లపల్లి సురేందర్ గౌడ్ బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ ఎంపికయ్యారు. సురేందర్ గౌడ్ చేస్తున్న సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ వారు సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డుకు ఎంపిక చేసి బుధవారం రాత్రి హైదరాబాద్‌లో ఎంపిక పత్రాన్ని సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల రాధాకృష్ణ అందజేశారు.ఈనెల 15న న్యూఢిల్లీలో బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డును అందజేయున్నట్లు రాధాకృష్ణ తెలిపారు

## జాతీయ ఇన్‌స్పైర్ పోటీలకు హర్షిత



జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్న బృందంలో హర్షిత

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 5 : రామగిరి మండలం చందనాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని డీహర్షిత జాతీయ స్థాయి పోటీలకు వెళ్లారు. గురువారం హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ కార్యాలయం నుంచి సిబ్బందితోపాటు ఇతర విద్యార్థులతోపాటు గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్‌తో కలిసి ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో హర్షిత యాంటీ పాండమిక్ వాటర్ బాటిల్‌ను ఎగ్జిబిట్‌ను ప్రదర్శించనున్నారు. హర్షిత జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై డీఈవో మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్, హెచ్‌ఎం లక్ష్మి, చైర్మన్ స్వప్న, సర్పంచ్ శంకర్ అభినందించారు.

## పట్టణాభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్5: పెద్దపల్లి పట్టణాభివృద్ధే లక్ష్యంగా పాలక వర్గం ముందుకు సాగుతున్నదని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడారు. రూ.5,81,28,000 వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని వివరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , కౌన్సిలర్లు, కో –ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరికి జైలు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 5: రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో పట్టుబడిన నంది వెంకటేశ్, చలిమడుగు నాగిరెడ్డికి గోదావరిఖని రెండో ఆదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ గురువారం జైలుశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో రెండోసారి పట్టుబడటంతో మేజిస్ట్రేట్ నంది వెంకటేశ్‌కు ఐదు రోజులు, చలిమడుగు నాగిరెడ్డికి మూడు రోజుల చొప్పున జైలుశిక్ష విధించారు.